# సర్వోన్నత న్యాయస్థాన నివేదికలు

## కలకత్తా ఇనుప వ్యాపారులు
## మరియు
## వాణిజ్య పన్నుల కమిషనరు మరియు మరొకరు
## ఫిబ్రవరి 23, 1996

## (న్యాయమూర్తులు శ్రీ బి.పి. జీవన్ రెడ్డి, శ్రీ కే.ఎస్. పరిపూర్ణన్)

**వాణిజ్య పన్ను:**

బెంగాల్ ఆర్థిక (అమ్మక పన్ను) చట్టము , 1941/నియమాలు S.4B – నియమము 89 A – ఇనుము మరియు ఉక్కుకొనుగోలు మరియు రవాణా వ్యాపారులు – అమ్మకపుదారులు మరియు రవాణాదారులు వస్తువులకు సంబంధించిన పత్రాలను తమ వద్ద ఉంచుకొని , అడిగినప్పుడు , చూపించవలసిన బాధ్యత సంబంధిత అధికారులు కోరినప్పుడు – బాధ్యత – అమ్మకముదారు లేక రవాణాదారు పైన సంబంధించిన ప్రకటనలకు చెందిన బాధ్యత ఉండవలిసిన అవసరము లేదు – కొనుగోలుదారు లేక రవాణాదారు సంబంధించిన ప్రకటన చూపించినట్లయితే , తాను అడిగినప్పటికి కూడా, అమ్మకము దారు వాటిని ఇవ్వలేదని రుజువు చేయవలసిన బాధ్యత కొనుగోలుదారులకు లేక రవాణాదారులకు కలదని ధర్మాసనము యొక్క ఆదేశము. దీనితో సంబంధిత అధికారి సంతృప్తి చెందినట్లయితే, వస్తువులను జప్తు చేయరాదు లేక జరిమాన విధించరాదు.

**తీర్పు:**

నియమము 89(2) యొక్క అర్థము మరియు ఉద్దేశ్యము దృష్ట్యా ఈ ఆదేశములు అవసరము అయినందువలన, తొలగించబడినవి.

**సివిల్ అప్పీలేట్ అధికార పరిధి:** సివిల్ అప్పీలు నెం. 3858 ఆఫ్ 1996.

పశ్చిమ బెంగాలు పన్నుల ధర్మాసనము యొక్క కేసు నెం. R.N. 296(T)/92 లో 17-6-1994 నాడు వెలువరించిన తీర్పు నుండి ఈ అప్పీలు నివేదించబడింది.

అప్పిలెంట్ల తరపున : శ్రీ ఎ. సుబ్బారావు

ప్రతివాదుల తరపున : శ్రీ సంతోష్ మెస్తే; శ్రీ J.R. దాస్ శ్రీ సింహా మరియు దాస్

న్యాయస్థానముచే ఈ క్రింది ఉత్తరువులు ప్రకటింపబడ్డాయి.

అనుమతి మంజూరు చేయబడింది.

ఇరు పక్షలను ఆంక్షించడమైనది.

బెంగాలు ఆర్థిక (అమ్మకపు పన్ను) చట్టము, 1949 లోని సెక్షన్ 4B ఈ విధంగా చెప్పుతున్నది.

“ఏ వ్యక్తి అయిన ఏదైన ఒక రైల్వే స్టేషను నుండి కాని : స్టీమరు స్టేషను నుండి కానీ విమానాశ్రయము నుండి కానీ తపాలా ఆఫీసు నుండి కానీ , అలాంటి ఏ ఇతర స్థలము నుండి కానీ , ప్రభుత్వము ద్వారా ప్రకటించబడిన విధంగా , ఏదైనా రవాణా వస్తువులను కానీ , ప్రకటించిన పరిమాణము కన్న ఎక్కువ మోతాదులో, మరియు నియమ నిబంధనలను అనుకూలంగా ఉంటే తప్ప రవాణా చేయరాదు. ఈ షరతులన్నియు పన్ను ఎగవేతను అరికట్టు దృష్టియందు ఉంచుకొని, ఈ చట్టము ద్వారా చేయబడినవి.

ఉప-నియమము (2) ప్రకటింపబడిన వస్తువులను ఒక చోటునుండి మరొక చోటుకు రవాణా చేయుటకు, సబ్-సెక్షన్ (1 ) లో సూచింపబడినవి తప్ప , ప్రభుత్వాన్నికి , రవాణాను సూచించిన నియమాలను క్రమబద్ధీకరించుటకు , అధికారాన్ని ఇస్తుంది , మరియు పన్ను ఎగవేర్త లేని విధంగా జరుగుతున్నట్లుగా నిర్ధారించుకొనడానికి, ఈ చట్టము ద్వార ఉద్దేశింపబడింది.

పై నియమాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వము నియమాలను రూపొందించింది. నియమము 89-A, ప్రత్యేకంగా ఉపనియమము (2) మన ఉద్దేశానికి సహేతుకమైనది. ఇది ఈ క్రింది విధంగా ఉంది.

2. ఎక్కడైతే ఇరవై అయిదు రూపాయలకు మించిన విలువ గల వస్తువు, పశ్చిమ బెంగాల్ నందు ఒక చోటీ నుండి ఇంకోక చోటుకు పంపబడతాయో

a) అటువంటి సరుకును రవాణా చేసే ఏ వ్యక్తి అయిన తన వెంట సరుకులకు సంబందించిన వివరణ , అప్పగించుటకు సంబంధించిన విషయాల వివరము : అమ్మకపు బిల్లు ; నగదు రశీదు లేదా అలాంటి దస్త్రము : మరియు ప్రకటన యొక్క అసలు మరియు నకలు ప్రతి సరకుల యజమానిచే సంతకము చేయబడినది, షెడ్యూల్లో చూపించిన విధంగా కలిగి ఉండి , రూల్ 70( A) లోని సబ్ రూల్ (1) లో చూపబడిన అధికారి అడిగినపుడు అతనికి చూపాలి , మరియు ఆయన ఆ దస్త్రాలతో సంతృప్తి

చెందినపుడు, ఆ పరిమాణము కలిగిన వస్తువులను , ప్రకటనలో చూపబడిన వస్తువులు , వాటి యొక్క వివరణలతో సరైనవిగా చూసుకోవాలి , వాటి యొక్క రావాణాను అనుమతించాలి. అతను అట్టి ప్రకటన యొక్క ఒక ప్రతిని తన వద్ద ఉంచుకొని , రెండవ కాపీ పైన కానీ రెండవ వైపున సంతకము చేసి , తేదీ సూచించి అది ఏ రవాణా చేసించో తెలుపుతూ, తన యొక్క నమోదు సూచిస్తూ తన మొహరు వేయాలి

b) ఏదైన స రుకుకు సంబంధించిన , క్లాజు (a) లో సూచింపబడిన ప్రకటన ప్రకారము నియమము 70(A) లోని సబ్ రూల్(1) లో సూచింపబడిన అధికారికి సమర్పించబడినట్లయితే, ఆ సరకును రవాణా చేయుచున్న వ్యక్తి , ఆ అధికారి అడిగినపుడు , తదుపరి ఎక్కడైన అడిగినప్పుడు , ఆ విధంగా కౌంటరు సంతకము చేసి, మొహరు వేసిన ఆ ప్రకటన ప్రతిని చూపించాలి.

షెడ్యూలు ప్రకటన

ప్రకటన నెం...

తేదీ .......

ఈ క్రింద తెలియచేసి పంపబడిన వస్తువులు పశ్చిమ బెంగాల్ నందలి ఒక ప్రదేశము నుండి పంపబడినవని ప్రకటించుతున్నాను.

1) పేరు మరియు చిరునామా రవాణాదారుడు.
2) (a) వస్తువులను పొందే వారి పేరు చిరునామా.
   (b) వస్తువులను పొందే వారి గుర్తింపు పొందిన ధృవ పత్రము (అమ్మకపు పన్ను చట్ట ప్రకారము గుర్తింపు పొందిన ధృవీకరింప బడినట్లయితే.

3) పంపబడిన ఊరు పేరు

4) గమ్యస్థానము

5) పంపబడిన సరుకుల వివరము

6) పరిమాణము

7) బరువు

8) విలువ

9) రవాణాదారు యొక్క బిల్ల/నగదు రశీదు / ఇతర పత్రములు (నెంబరు , తేదీ : తెలియ పరచండి)

10) సరుకుల యొక్క గమ్యస్థానము యొక్క వివరణ మరియు తేదీ

నేను/మేము బెంగాలు ఆర్థిక (అమ్మకపు పన్ను చట్టము , 1941/పశ్చిమ బెంగాలు అమ్మకపు పన్ను చట్టము , 1954 ప్రకారము నమోదు చేసుకున్నా ధృవపత్రము నెం. కలిగి ఉన్నానని తెలియచేయుచున్నాను.

నేను/మేము ఈ వస్తువులను పశ్చిమ బెంగాలు నందు తయారు చేయలేదు/పశ్చిమ బెంగాలు బయటనుండి రవాణా చేయలేదు.

పైన తెలిపిన వివరములు నాకు తెలిసినంత వరకు నిజమైనవని తెలియచేయుచున్నాను.

ప్రకటనదారు సంతకము మరియు హోదా

గుర్తుంచుకోండి:

1) ఈ ప్రకటన రవాణాదారు యొక్క కార్యాలయపు జారీ సంఖ్య , మరియు దాని యొక్క రెండవ ప్రతి అతని వద్ద నిలువ చేసుకోవాలి.
2) అనవసర పదాలను కొట్టి వేయండి.

[ప్రకటన నెం.1863 FT. తేదీ 25-04-1985 నాడు చేర్చబడింది , 1-05-1985 నుండి అమలు లోనికి రాబడుతుంది] ఉపనియమము (2) యొక్క క్లాజు (a) ప్రకారం సరుకు రవాణా చేయుచున్న వ్యక్తి ఇచ్చట తెలుపబడిన పత్రాల యొక్క మూడు సెట్లను తనతో ఉంచుకోవాలి i) సరుకుల యొక్క లేదా గమ్యమునకు సంబందించిన వివరము ii) అమ్మకపు బిల్ల , నగదు రశీదు లేదా అలాంటి పత్రము iii) సరకు రవాణాకు సంబంధించి షెడ్యూలులో చూపబడిన నమూనాలో రవాణాదారు చేసుకొని , అతని యొక్క అధీకృత ప్రతినిధి కానీ చేత సంతకము చేయబడిన ప్రకటన యొక్క రెండు ప్రతులు. ఈ పత్రములన్నియు, అధీకృత్త ప్రతినిధి చేత కానీ , అందు ఉందహరించిన అని వివరములు ఉన్నవని ,

సంతకము చేయబడాలి. ఈ వస్తువు వలన రవాణా చేయుచున్న వ్యక్తి , ఈ ప్రకటనతో పాటు మిగతా సంబంధిత పత్రములన్నింటిని, సంబంధిత అధికారి కోరినప్పుడు చూపించాలి.

ఇచ్చట మనము ఇనుము మరియు ఉక్కు వ్యాపారుల గురించి మాత్రమే చర్చిస్తున్నాము. ఇనుము మరియు ఉక్కు మొదటి అమ్మకపు స్థానము నందు చెల్లించబడాలి. పెద్ద తయారీదారులచేత ఇనుము మరియు ఉక్కు తయారు చేయబడుతున్నవి. వారి వాటిని అమ్మినప్పుడు , వాటి ప ;ఈ పన్ను చెల్లించాలి. ఇచట అప్పిలెంట్లు కొనుగోలు దారులు మాత్రమే , వారి వ్యాపార నిమిత్తము ఈ వారు కొనుగోలు చేసిన సరుకులను రవాణా చేస్తారు. పైన తెలుపబడిన పత్రాలు , మూడు సెట్లు కొనుగోలుదారులు , రవాణాదారుల వద్ద ఉండాలని , మరియు పైన తెలుపబడిన మూడు సెట్ల పత్రాలు అధీకృత అధికారి అడిగినప్పుడు చూపించాల్సిన బాధ్యతను రవాణా దారుపైన/కొనుగోలు దారుపైన భాధ్యతను ఉంచినారని; కానీ అమ్మక దారులపైన/రవాణా చేయు వారిపైన అట్టి భాధ్యత ఉంచలేదన్నది వారి యొక్క అభియోగము. దీని యొక్క ఫలితం ఏమంటే అమ్మకముదారులు 89 A(2)నందు చూపిన విధంగా ప్రకటనను జారీ చేయుటలేదు. కాబట్టి అప్పిలెంట్లు , అధికారులు అడిగినప్పుడు అట్టి ప్రకటనానను చూపలేకపోతున్నారు, అందువలన వారు ఆర్దినమైన నష్టాన్ని భరించడమే కాకుండా వేధించబడుతున్నారు. శ్రీ A. సుబ్బారావు, గౌరవనీయ అప్పిలెంట్లు తరపున న్యాయవాది , నియమములో సూచించవలసిన అమ్మకముదారు లేదా వస్తువు రవాణాదారు వస్తువులకు సంబంధించి వ్రాతపూర్వకముగా ఇవ్వవలసిన ప్రకటనను వారి పై జారీ చేయు భాధ్యతను విధించకుండా , రవాణాదారు లేక కొనుగోలుదారు వారిని వెంట ఉంచుకోవాలనటు అసంజసమైనదని మరియు అణచివేత కార్యక్రమని పునరుద్ఘాటించినారు. మేము ఇట్టి ఇబ్బందిని సరియైనదిగా భావించుట లేదు.ఈ నియమము రవాణా చేయబడే వ్యక్తి ప్రకటనను , అందుకు సంబంధించ నామనాలో , తన చేత గాని తన యొక్క అధీకృత ప్రతినిధి చేత గాని సంతకము చేయబడే, రెండు ప్రతులలో జారీ చేయ వలసిన భాధ్యతను అతని పైనే విధిస్తున్నది. ఈ నియమము చట్టబద్ధమైన భాధ్యతను విక్రేత లేదా / రవాణాదారు పైన విధించి, రవాణా చేయు వ్యక్తి / కొనుగూఉదారు వాటిని వెంట ఉంచుకొనవలసినదిగా చెప్పుతున్నది . ఇవి అన్నియు అమ్మకపు పన్ను ఎగవేతను నిరోధించుటకు మరియు వాటిపై నిఘా ఉంచుటకు రవాణా ఉంచ బడినవి మరియు అమ్మకము దారులు ఎలాంటి చట్టబద్దమైన ఇబ్బందిని దాని పై సూచింప జాలదు.

కావున మేము ఈ అప్పీలు పైన పేర్కొన్న సూచనలలో , ఆదేశాలతో/వివరణలతో పరిష్కరిస్తాము.

ట్రిబ్యునల్ తన యొక్క తీర్పు నందలి పేరాగ్రాఫు – 16 యందు ఇవ్వబడిన ఆదేశాలను ఈ క్రింది విధంగా స్పష్టీకరిస్తున్నాము. ఎప్పుడైతే ఒక రవాణాదారుడు నియమము 89 A (2) ప్రకారము అవసరమైన విధంగా వ్రాతపూర్వకమైన ప్రకటనను చూపించుటకు విఫలమవుతాడో , అప్పుడు అతడు వ్యాపారి లేదా రవాణాదారుడు అటువంటి ప్రకటన ఇవ్వమని , కానీ అతడు అలాంటి ప్రకటనను ఇవ్వడానికి నిరాకరించినాడని నిరూపించడానికి అవకాశము ఇవ్వాలని ఆదేశిస్తున్నాము. ఒక వేల అందుకు సంబంధించిన అధికారి , ఆ రవాణాదారుడు వాటిని పొందుటకు నిర్లక్షము చూపలేదని తృప్తి చెందినట్లయితే, మరియు ఆ సరుకు రవాణా చేయబడిన వ్యక్తి లేదా వ్యాపారి అట్టి ప్రకటనను ఇవ్వలేదని కానీ లేదా ఇచ్చుటకు నిరాకరించినాడని , అతను అట్టి వ్యాపారిని అర్థించినప్పటికి కూడా నిరాకరించినాడని తెలియ చేసినట్లయితే , అతను నియమము 89 A(2) ప్రకారము ప్రకటనను సమర్పించలేదనే ఒక్క ఆధారము పైన అట్టి ఇనుము కానీ ఉక్కును కానీ జప్తు చేయరాదని లేదా జరిమానా విధించరాదని తెలియచేయుట – ఆచరించుటకు సాధ్యంకాదని మరియు అది ఇతర సమస్యలకు దారి తీసే అవకాశం ఉంది. కానీ , ఏది ఏమయినప్పటీ నియమము 89 A(2) గురించి మేము చేసిన వివరణ దృష్ట్యా, పైన పేర్కొన్న ఆదేశాలు అవసరమయినవి అయినందు వలన , వాటిని తొలిగిస్తున్నాము. అదే విధంగా అప్పీలు పరిష్కరింపబడింది. ఖర్చులు లేవు.

అప్పీలు పరిష్కరింపబడింది.